క్లుప్తంగా

వెలిచాల సర్పంచ్ ఇంటికి వచ్చిన మంత్రి జగదీశ్ రెడ్డి



రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామ సర్పంచ్ వీర్ల సరోజనప్రభాకర్‌రావు కరీంనగర్‌లోని ఇంటికి శనివారం రాత్రి మంత్రి జగదీశ్వర్‌రెడ్డి వచ్చారు. వారి కుటుంబసభ్యులతో కాసేపు మాట్లాడారు. గ్రామాభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్, రామడుగు సింగిల్ విండో చైర్మన్, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీర్ల వేంకటేశ్వర్‌రావు, మాజీ జెడ్పీటీసీ కవిత పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

శంకరపట్నం : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినేందుకు కరీంనగర్ చెందిన గుంటుక రాజు సహకారంతో స్నేహితులు ప్లేట్లు పంపిణీ చేశారు. మండలంలోని అంబాల్‌పూర్, ఇప్పలపల్లి, వంకాయగూడెం, తాడికల్ ఎస్సీ, బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు చెందిన 250 మంది విద్యార్థులకు అనుమాండ్ల సాయిచరణ్, సాగర్, అజయ్ తేజ్ అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు సేవా కార్యక్రమాలు చేస్తున్న గుంటుక రాజు స్నేహితులను ఉపాధ్యాయులు అభినందించారు.

కొండచిలువను పట్టుకున్న యువకుడు



మానకొండూర్: మండలంలోని గట్టు దుద్దెనపల్లికి చెందిన మంద శ్రీనివాస్ అనే యువకుడు శుక్రవారం రాత్రి కొండ చిలువను పట్టుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం రాత్రి గట్టు దుద్దెనపల్లి గ్రామాన్ని ఆనుకొని ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి గుట్ట నుంచి వస్తున్న ఓ కొండచిలువను ఓ ఇంటి యజమాని చూశాడు. వెంటనే గ్రామానికి చెందిన మంద శ్రీనివాస్ అనే యువకుడికి సమాచారం అందించడంతో కొండచిలువ పట్టుకున్నారు. అనంతరం కొండచిలువను గ్రామ శివారులోని పోల్కమ్మ గుట్ట వద్ద వదిలిపెట్టాడు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను గ్రామస్తులు అభినందించారు.

కు.ని శిబిరం



శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి సూచనలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

హుజూరాబాద్‌రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం కు.ని శిబిరం నిర్వహించినట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు తెలిపారు. ఈ శిబిరానికి 33 మంది హాజరు కాగా వైద్యుడు శ్రీకాంత్ రెడ్డి శస్త్ర చికిత్స చేశారు. అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పంజాల ప్రతాప్, పబ్బ రవీందర్, సదానందం, తదితరులున్నారు.

మెహందీ వేడుకలు

గంగాధర: మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలోని నరేంద్ర విద్యాలయంలో శనివారం విద్యార్థులు మెహందీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆషాఢమాసం సందర్భంగా పాఠశాలలో మెహందీ పెట్టుకొని సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలకు గురికావొద్దు



ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్న మేనేజర్ నాగేంద్ర

శంకరపట్నం : రైతులు, ఖాతాదారులు ఆన్‌లైన్ మోసాలకు గురికావద్దని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నాగేంద్ర అన్నారు. మండలంలోని కేశవపట్నం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ కార్యాలయంలో శనివారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్లు వస్తే అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం అందించవద్దని సూచించారు. వర్షాకాలంలో రైతులు వ్యవసాయ బావుల వద్ద జాగ్రత్తలు పాటించాలన్నారు. బ్యాంక్‌లో అందిస్తున్న సేవలను వివరించారు. పాలసీదారులకు అందిస్తున్న బీమా వివరాలపై అవగాహన కల్పించారు.

'కేజీబీవీ' భవనం ప్రారంభమెప్పుడో ?

- ఐదేళ్లుగా అద్దె భవనంలోనే..
- పాఠశాలలో 280 మంది విద్యార్థినులు
- అరకొర వసతులతో ఇక్కట్లు



నూతన కేజీబీవీ పాఠశాల భవనం

ఇల్లందకుంట : మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో అరకొర వసతులతో ఐదేళ్లుగా విద్యార్థినులు అవస్థలు పడుతున్నారు. 280 మంది విద్యార్థినులకు కేవలం ఐదు మరుగుదొడ్లు, ఐదు స్నానపు గదులు, నాలుగు తరగతి గదులతో ఏళ్లుగా అద్దె భవనంలో బోధన చేస్తున్నారు. మండల పరిధిలోని శ్రీరాములపల్లి శివారులో రూ. 3.35 కోట్ల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించారు. పనులు పూర్తి కాకపోవడంతో రూ.26లక్షలు అదనంగా కేటాయించారు. కొన్ని పనులు మినహా నిర్మాణం పూర్తయి మూడు నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోకపోవడం పట్ల విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అయినా నూతన భవనంలోకి వెళ్లి విద్యాభ్యాసం కొనసాగిద్దామనుకున్నా పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థులకు మళ్లీ నిరాశే మిగిలింది.

వర్షం పడితే ఇబ్బందులు

ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు 280 మంది విద్యార్థినులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. ఇరుకైన రేకుల షెడ్డులో నాలుగే తరగతి గదులు ఉండటంతో విద్యార్థినులకు ఆరుబయట పాఠాలు బోధిస్తున్నారు. వర్షం పడితే పాఠాలు ఎక్కడ బోధించాలో తెలియక ఉపాధ్యాయులు అయోమయానికి గురవుతున్నారు.

అసంపూర్తిగా పనులు

మూడేళ్లు గడుస్తున్నా పాఠశాల నిర్మాణ పనులు ఇంకా అసంపూర్తిగానే కనిపిస్తున్నాయి. గ్రామానికి దూరంగా శివారు ప్రాంతంలో పంటచేన్ల మధ్య విద్యాలయం ఉండటంతో పాములు, విష పురుగులు వచ్చే ప్రమాదముంది. ప్రధానంగా పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం లేదు. ప్రధాన ద్వారం ముందు ఐరన్ గేట్ ఏర్పాటు చేయాలి. సీసీరోడ్డు నిర్మాణం చేపట్టలేదు. చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశంలో వాష్‌బేషన్, ఆర్ ఓ ప్లాంట్ , గ్రీన్ బోర్డులు, తరగతి గదుల్లో చిన్న సెల్ఫ్‌ల నిర్మాణం, గార్డెనింగ్ , కరెంట్ కనెక్షన్, గ్రౌండ్ లెవెలింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని త్వరగా పూర్తిచేసి పాఠశాలను ప్రారంభించే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

భవనం ప్రారంభించాలి



ఐదేళ్లుగా అద్దె భవనంలో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి నూతన భవనాన్ని ప్రారంభించి అందుబాటులోకి తేవాలి. అసంపూర్తి పనులను పూర్తిచేయాలి. వారం రోజుల్లోపు ప్రారంభించకుంటే విద్యార్థినుల తల్లిదండ్రులతో ఆందోళన చేపడుతాం. - యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎండీ సజ్జిద్

వసతులు లేవు



అరకొర వసతులతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. మా కూతురు సంధ్యన తొమ్మిదో తరగతి చదువుతోంది. పాఠశాలలో సరైన వసతులు లేవు. వర్షం వస్తే ఇబ్బందిగా ఉంది. పేరెంట్స్ మీటింగ్‌లో పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఎస్‌ఓతో మాట్లాడాం. నూతన భవనంలోకి షిఫ్ట్ చేయాలని కోరాం. -పెద్ది రాజుల రవీందర్, నర్సింగాపూర్, వీణవంక

పనులు పూర్తికాగానే ప్రారంభిస్తాం



కేజీబీవీ నూతన భవనంలో నాలుగైదు పనులు మినహా నిర్మాణం పూర్తయింది. విద్యార్థినుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. రెండు మూడు రోజుల్లో పనులు పూర్తి కాగానే నూతన భవనం ప్రారంభిస్తాం. - జనార్దన్‌రావు, జిల్లా విద్యాధికారి

మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన



మోకాళ్లపై నిరసన తెలుపుతున్న నిర్వాహకులు



వంటవార్పులో నాయకులు, నిర్వాహకులు

శంకరపట్నం: వేతనాలు పెంచాలని మండలంలోని కేశవపట్నం అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటంతో శనివారం మధ్యాహ్న భోజన నిర్వాహకులు మోకాళ్లపై నిరసన తెలిపారు. నెలల తరబడి ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదని మధ్యాహ్న భోజన నిర్వాహకుల కమిటీ జిల్లా అధ్యక్షుడు బొజ్జ సాయిలు ఆరోపించారు. వేతనాల పెంపు, బిల్లులు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. రజిత, షహానా బేగం, అహల్య, సరోజన, లక్ష్మి, నాగమ్మ, సారమ్మ, సౌందర్య, భాగ్యలక్ష్మి, ప్రమీల, పద్మ, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరంలో..

గన్నేరువరం: మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రగతి భవన్ ముట్టడిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య అన్నారు. మండలకేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మెకు శనివారం మద్దతు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 17న ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు, 19న ఎంఈవోలకు, 21న డీఈవో కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. పెంచిన వేతనాలను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బామండ్ల రవీందర్ మద్దతు తెలిపారు. మండల కార్యదర్శి అంజిరెడ్డి, సహాయక కార్యదర్శి శ్రీశైలం, కార్మికులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టౌన్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఏసీపీ



సిబ్బందితో మాట్లాడుతున్న ఏసీపీ

హుజూరాబాద్‌రూరల్ : పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్‌ను శనివారం ఏసీపీ ఎల్ జీవన్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా నమోదైన కేసుల వివరాలు, విచారణ వివరాలను అడిగితెలుసుకున్నారు. పట్టణంలో, మండలంలోని ఆయా గ్రామాల పరిస్థితుల గురించి ఆరాతీశారు. ఇక్కడ ఎస్సై రాజన్న, తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ మండల కార్యదర్శిగా అనిల్



మానకొండూర్ : మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన భూమ అనిల్ బీఆర్‌ఎస్ మండల కార్యదర్శిగా, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కూకట్ల రమ బీఆర్‌ఎస్ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు అనిల్, రమకు నియామక పత్రం అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, తదితరులున్నారు.

క్రీడాకారులకు బహుమతుల అందజేత



బహుమతులు అందజేస్తున్న గంగాడి కృష్ణారెడ్డి

మానకొండూర్: ఖేలో కరీంనగర్ జీతో కరీంనగర్, పార్లమెంట్ క్రీడోత్సవాల్లో భాగంగా మే నెలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వివిధ క్రీడా విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందించారు. మానకొండూర్‌లో క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు మాడ వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకుడు నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు, నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, నాయకుడు సొల్లు అజయ్ వర్మ, మానకొండూర్ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, నాగసముద్రాల సంతోష్, వంగళ ఆంజనేయులు, సోన్నాకుల శ్రీనివాస్, ఉషకోయిల రమేశ్, బీజెవైఎం అధ్యక్షుడు భాషబోయిన ప్రదీప్ యాదవ్, ఆరెల్లి శ్రీహరి, బామండ్ల రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టిరోడ్లతో ఇబ్బందులు

సైదాపూర్: మండలంలోని పలు గ్రామాలకు వెళ్లాలంటే దశాబ్ద కాలంగా మట్టి రోడ్లతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డీసీసీ అధికార ప్రతినిధి మ్యాకల రవీందర్, డీసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు చాడ కొండల్ రెడ్డి ఆరోపించారు. శనివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. మండలంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. మట్టి రోడ్లకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పుకుంటున్న పాలకులు పనులు చేయించడం లేదన్నారు. గర్రెపల్లి, ఆరెపల్లి, రాయికల్ తండాలకు రూ.కోట్లలో నిధులు మంజూరైనట్లు అధికార పార్టీ నాయకులు ప్రకటించారని, పనులు ఎందుకు చేయించడం లేదని ప్రశ్నించారు. పెరుకపల్లి చిలుకలవాగు వంతెన తెగిపోయి 18 ఏళ్లు కావస్తోందని ఏటా ప్రతిపాదనలు పంపామని అధికారులు, పాలకులు కాలం గడుపుతున్నారన్నారు. ఇప్పటికైనా పనులు చేయించాలని వారు డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

చొప్పదండి: మండల కేంద్రంలో ఆటో, కారు ఢీకొన్న ఘటనలో ఆటో బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న కూలీలతో పాటు ఆటో డ్రైవర్‌కు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. స్థానికుల వివరాలు.. వరంగల్ నుంచి ధర్మపురి దేవస్థానానికి దర్శనం కోసం వెళ్తున్న వారి కారు, చొప్పదండికి చెందిన కూలీలతో వెళ్తున్న ఆటో ఢీకొన్నాయి. ఆటో బోల్తా పడటంతో పెద్ది చంద్రకళ, పెద్ది తిరుపతి, పెద్ది లచ్చవ్వ, కొత్తూరి పుష్పలత, ఆటో డ్రైవర్ జంగం సత్యనారాయణ గాయపడ్డారు. ఇందులో పుష్పలత ఎడమ చేయి ఫ్యాక్చర్ కాగా, లచ్చవ్వ తల, కాళ్లకు గాయాలయ్యాయి. డ్రైవర్‌కు ఎడమ కన్నుతో పాటు మోకాలుకు గాయాలు కాగా చంద్రకళ మోకాళ్లకు, తిరుపతి భుజాలకు గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



సన్మానిస్తున్న అయ్యప్ప భక్తులు

చొప్పదండి: ఆధ్యాత్మిక కళా ప్రదర్శనను చాటడంతోనే తనకు నంది అవార్డు దక్కిందని రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డు గ్రహీత శంకర్ గౌడ్ అన్నారు. మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ సమీపంలోని చేర్యాలలో పదునెట్టాంబడి పూజ ఘనంగా నిర్వహించడంతో తనకు అవార్డు ప్రదానం చేశారని శంకర్‌గౌడ్ తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పొరండ్ల భాస్కర్, ఏనుగు లింగారెడ్డి, రావుల శ్రీనివాస్, గొల్లపల్లి శ్రవణ్‌కుమార్, ఎన్నం మునీందర్, ఉస్కె రాజశేఖర్ రెడ్డి, యామ రమేశ్, రాజు, చెట్‌పల్లి దామోదర్, జమ్ముల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీలను గుర్తించాలి

ఇల్లందకుంట: రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులకు శిక్షణ ఇస్తామనడం తమకెంతో గర్వకారణమని ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్స్ జిల్లా అధికార ప్రతినిధి పైడిపెల్లి భీమన్న అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న ఆర్‌ఎంపీ, పీఎంపీలను ప్రభుత్వం గుర్తించాలని, వారికి శిక్షణనిచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పంజాల తిరుపతి, గ్రామీణ వైద్యులు శంకర్, సాంబమూర్తి, జయమూర్తి, వేణుగోపాల్, అర్జున్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనపై పుస్తకం పంపిణీ



పుస్తకం అందజేస్తున్న కృష్ణారెడ్డి

జమ్మికుంట: పట్టణంలోని సంపర్క్ సే సమర్థన్ కార్యక్రమంలో భాగంగా కేవీకేలోని శాస్త్రవేత్తలు గుడిపల్లి ప్రభాకర్, అలేటి ప్రశాంతి, పల్లె అనిల్‌కుమార్, ఎల్ మహేశ్‌ను కలిసి ప్రధాని మోదీ తొమ్మిదేళ్లలో వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన అభివృద్ధిపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వివరించారు. అనంతరం ప్రత్యేక పుస్తకాన్ని శనివారం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సంపత్‌రావు, శీలం శ్రీనివాస్, జీడీ మల్లేశ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బోనాల పండుగ



వివిధ వేషధారణలో గోపాల్‌రావుపేట శ్రీప్రగతి పాఠశాల విద్యార్థులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట శ్రీ ప్రగతి పాఠశాల, గుండి అక్షర పాఠశాల, రామడుగులోని విన్నర్స్ పాఠశాలలో శనివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. బ్రిలియంట్ పాఠశాల, విన్నర్స్ పాఠశాలలో గోరింటాకు వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పంజాల ప్రమీల, పాఠశాలల కరస్పాండెంట్లు రాధాకృష్ణ, పంజాల జగన్ మోహన్‌గౌడ్, తోట కిరణ్, ప్రధానోపాధ్యాయుడు నరసయ్య, ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, భూమయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ నగర్‌లో..

మానకొండూర్ రూరల్ : మండలంలోని శ్రీనివాస్ నగర్‌లో కస్తూర్బా విద్యాలయంలో శనివారం బాలసభ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా విద్యార్థినులు నెత్తిన బోనం ఎత్తుకొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వప్న, ఉపాధ్యాయిని బృందం, బాలికలు పాల్గొన్నారు.



బోనం ఎత్తుకున్న విద్యార్థిని

చొప్పదండి: బోనాల పండుగ సందర్భంగా పట్టణ వీధుల్లో విద్యార్థులు ఊరేగింపు నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలతో అలరించారు. గ్రామంలోని పోచమ్మ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. పాఠశాలల్లో అమ్మవారి అలంకారాలను నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.

మంత్రి దంపతులకు సన్మానం



మంత్రి దంపతులను సన్మానిస్తున్న నాయకులు

హుజూరాబాద్‌రూరల్ : రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులను నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం రాత్రి కరీంనగర్‌కు వెళ్తున్న క్రమంలో హుజూరాబాద్ క్లబ్ వద్ద ఆగారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, స్థానిక నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. మంత్రి వివాహ దినోత్సవం సందర్భంగా నాయకుల సమక్షంలో దంపతులు కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక నాయకులు మంత్రి దంపతులను ఘనంగా సన్మానించారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న జేఎస్‌ఆర్

చిగురుమామిడి: సమాజ అభ్యున్నతికి కృషిచేస్తున్న జర్నలిస్టుల పాత్ర కీలకమని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం నామమాత్రపు పథకాలను చేపడుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం చిగురుమామిడి మండలంలోని సుందరగిరిలో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని మండలాల్లో పనిచేస్తున్న వారికి ఇప్పటికీ నివేశనా స్థలాలు ఇవ్వకపోగా, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల ఊసేలేదన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే ప్రతి జర్నలిస్టుకు రూ.10 లక్షల ప్రమాదబీమా సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి తాను పోటీచేయనున్నట్లు తెలిపారు. పలువురు బీ జేపీ నాయకులు, కార్యకర్తలు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



జమ్మికుంట : సమ్మెలో పాల్గొన్న కార్మికులు

జమ్మికుంట: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికుల చేస్తున్న సమ్మె శనివారం పదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ప్రభుత్వం దిగి వచ్చేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి రవీందర్, కార్మికులు సారయ్య, రమేశ్, తిరుపతి, నాగరాజు, మొగిలి, రవి, సతీశ్, అశోక్, కార్మికులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం పదో రోజుకు చేరింది. సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని జిల్లా అధ్యక్షుడు మల్లేశం అన్నారు. గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా పనిచేసిన తమపట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని ఆరోపించారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. మల్లేశం, తిరుపతి రావు, సురేశ్. సంపత్, తదితరులు పాల్గొన్నారు.

అల్బెండజోల్ మాత్రలు వేయించాలి



మాట్లాడుతున్న వైద్యురాలు సన జావేరియా

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీలో వైద్యురాలు సన జావేరియా ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బందికి జాతీయ నులి పురుగు నిర్మూలన అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 19 సంవత్సరాల్లోపు వారందరికీ అల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈనెల 20న నులి పురుగు నిర్మూలన మాత్రలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కార్తీక, అపర్ణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, సూపర్‌వైజర్ స్వరూప, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'బహుజన రణభేరికి తరలిరావాలి'

గంగాధర: ఆగస్టు 6న చొప్పదండిలో నిర్వహించే బహుజన రణభేరికి ప్రజలు, కార్యకర్తలు తరలిరావాలని బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ నల్లాల రాజేందర్ పిలుపునిచ్చారు. మండలంలో శనివారం రణభేరి బహిరంగ సభకు సంఘీభావంగా సైకిల్ యాత్ర చేపట్టారు. మండలంలోని ర్యాలపల్లిలో మొదలై బూర్గుపల్లి, లక్ష్మీదేవిపల్లి, నాగిరెడ్డిపూర్, గంగాధర, మధురానగర్ చౌరస్తా, వెంకంపల్లి, ఉప్పరమల్యాల, రంగరావుపల్లి, గర్శకుర్తి గ్రామానికి చేరుకుంది. సైకిల్ యాత్రలో నాయకులు మేకల రవీందర్, కొంకటి శేఖర్, కాంత, షమీ, పిట్ట మనోహర్, సురేశ్, నివాస్, గజ్జల స తీశ్, నెల్లి మహేశ్, రమేశ్, రాహేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.